ప్రజాశక్తి

ఆదివారం 10 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో టైర్లు దహనం చేసి నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులు.

వెల్లువెత్తిన నిరసనలు

- చంద్రబాబు అరెస్టుతో భగ్గుమన్న టిడిపి శ్రేణులు
- ముందస్తుగా ఎక్కడికక్కడ అరెస్టులు
- జాతీయ రహదారి పొడవునా అడ్డగింతలు
- లాఠీలతో తరిమివేసిన పోలీసులు
- మధ్యాహ్నం వరకు ఆర్‌టిసి బస్సుల నిలిపివేత

ప్రజాశక్తి – గుంటూరు జిల్లాప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులు శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు శనివారం తెల్లవారుజాము నుంచే ప్రధాన నాయకులను అరెస్టు చేసి పోలీసుస్టేషన్లకు తరలించారు. మరికొంతమందిని ముందస్తు అరెస్టు చేశారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆర్‌టిసి అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బస్సులను నిలిపివేశారు. దుకాణాలను కూడా కొంత మంది వ్యాపారులు మధ్యాహ్నం

చిలకలూరిపేటలో చంద్రబాబు కాన్వాయ్ వస్తుండగా రహదారిపైకి చేరిన టిడిపి శ్రేణులు

వరకు మూసివేశారు. గుంటూరులో నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, కన్నా లక్ష్మీనారాయణ, మాకినేని పెదరత్తయ్య, కోవెలమూడి రవీంద్ర, నశీర్‌ఆహ్మద్ ఇళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. చిలకలూరిపేటలో పత్తిపాటి పుల్లారావు, నర్సరావుపేటలో ఆరవిందబాబును గృహ నిర్బంధంలో ఉంచారు. ఇంటి నుంచి బయటకు వచ్చిన కోవెలమూడిని అరెస్టు చేసి అరండల్‌పేట పోలీసు స్టేషన్‌కు, నశీర్ ఆహ్మద్‌ను లాలాపేటకు తరలించారు. స్థానిక లాడ్జిసెంటర్‌లో నిరసన తెలుపుతున్న నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తిరిగి సాయంత్రం చంద్రబాబు కాన్వాయ్ తాడేపల్లి వెళ్తుండగా కోవెలమూడి రవీంద్ర తదితరులు నిరసన వ్యక్తం చేస్తుండగా మరోసారి అరెస్టు చేశారు. తక్కెళ్లపాడు వద్ద తెలుగుయువత ఆధ్వర్యంలో రహదారులపై టైర్లు తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు కాన్వాయ్‌కు అడ్డుపడిన కంభంపాటి శిరీష, రావిపాటిసాయిపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. తెలుగుయువత కార్యకర్తలపై తక్కెళ్లపాడు అడ్డరోడ్డువద్ద జాతీయ రహదారిపై విరుచుకుపడ్డారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మెయిన్ రోడ్‌లో ధర్నా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు (చిన్నబాబు) టిడిపి నాయకులు నిరసన తెలిపారు. తెనాలి–నారాకోడూరు రోడ్డులో అంగలకుదురు ప్రధాన కూడలిలో పార్టీ నాయకులు వీరవల్లి మురళి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. మంగళగిరిలో టిడిపి నేతలను గృహనిర్బంధంలో ఉంచినా కార్యకర్తలు నిరసన తెలిపారు. పార్టీ జిల్లా నాయకులు పోతినేని శ్రీనివాసరావును అరెస్టు చేశారు. కార్యకర్తలు జగన్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి టైర్లు కాల్చారు.. పిడుగురాళ్ల ఐలాండ్‌సెంటర్‌లో టిడిపి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. గుంటూరు గుజ్జనగుండ్ల వద్ద టిడిపి నాయకులు మన్నమ మోహన్‌కృష్ణ ఆధ్వర్యంలో సిఎంజగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పశ్చిమ ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర నాని నాయకత్వంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అశోక్ నగర్, కోరిటపాడు గుజ్జనగుండ్ల లాడ్జి సెంటర్లో టైరులు తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. రాజధాని గ్రామాల్లో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు సానుభూతి తెలిపేందుకు పలువురు కుంచనపల్లి వెళ్లారు. అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో నిరసన వ్యక్తం చేశారు. శనివారం రాత్రి నర్సరావుపేటలో కాగడాల ప్రదర్శన చేశారు.

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించండి

- పైర్లు ఎండిపోతున్నా పట్టించుకోని పాలకులు 8 లో
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి : రైతు సంఘం

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

దళితుల సమస్యలపై డిసెంబర్ 4న చలో పార్లమెంట్

- ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తూ రిజర్వేషన్లు లేకుండా చేస్తున్న బిజెపి
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం నిర్వీర్యానికి కుట్ర
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు
- 'దళితుల సమస్యలు- పరిష్కారం' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం

వార్త మెయిన్‌లో

గుంటూరులో జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌ను పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

4428 పెండింగ్ కేసులు పరిష్కారం

నెలకు 40 ప్రసవాలు తగ్గకుండా చేయాలి

- విధుల్లో ఉన్న, లేని వైద్యుల వివరాలు బోర్డుపై రాయండి
- అమరావతి ఆస్పత్రిలో పల్నాడు కలెక్టర్ తనిఖీలు

అరెస్టుకు గల్లాజయదేవ్ ఖండన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

చంద్రబాబు అరెస్టును గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఖండించారు. తెలుగుజాతి ఔన్నత్యానికి పాటుపడుతూ రెండు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేసిన చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపుతోనే అరెస్టు చేశారని ఆయన పేర్కొన్నారు.

చీకటిరోజు : నిమ్మల శేషయ్య

చంద్రబాబు అరెస్టు రాష్ట్రానికి చీకటి రోజు అని టిడిపి నాయకులు నిమ్మల శేషయ్య అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పోలీసులు తీరు సరిగా లేదన్నారు. జగన్ మోచేతి నీళ్ల సాగుతున్న అధికారులు సిగ్గుపడాలన్నారు. జాతీయ స్థాయిలో మచ్చలేని నేత చంద్రబాబు అని జగన్ రాజకీయ కక్షతో కుట్రపన్ని అరెస్టు చేయించారని అన్నారు.

దోమల నివారణ చర్యల్లో మలేరియా ఫైలేరియా సిబ్బంది

మలేరియా, డెంగీ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో మలేరియా, ఫైలేరియా యూనిట్ల ఆధ్వర్యంలో మలేరియా, డెంగీ వ్యాధుల నివారణపై ఇంటింటి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. దోమలు గుడ్లు పెట్టే కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ బాటిల్స్, గాజు సీసాలు, టైర్లు, రుబ్బురోలు తదితర దోమల ఆవాసాలను పరిశీలించారు. సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి ఆడ ఎడిస్ దోమ కాటు ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, ఈ దోమ నీటిలో గుడ్లు పెడుతుందని, ప్రజలు ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. డెంగీతో ప్లేట్లెట్లు సంఖ్య తగ్గిపోతుందని, ఎవరైనా జ్వరపీడితులుంటే సమీపంలోని ఆరోగ్యకేంద్రాలను సంప్రదించి ఉచిత వైద్య సహాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ.చంద్రమౌళి, జి.రవికుమార్, డి.శ్రీనివాసరావు, టి.ప్రసాద్, బి.మల్లేశ్వరరావు, ఎఎన్ఎం రాణి, హెల్త్ అసిస్టెంట్ రషీద్ నవీద్, బాషిత్, ఆశా కార్యకర్తలు లీలావతి భాయ్, సుజాత భాయ్ పాల్గొన్నారు.

ఎంపీ బాలశౌరిని సత్కరించిన నాజర్

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శనివారం పొన్నూరు పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముస్లిమ్ మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ నాజర్‌తో బాలశౌరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాలశౌరిని సత్కరించారు.

చంద్రబాబు అరెస్టు కలకలం

వీక్షణం

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు ఉమ్మడి గుంటూరు జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. స్కిల్ డెవలప్‌మెంట్‌స్కామ్‌లో సిఐడి నమోదు చేసిన కేసు చంద్రబాబును ప్రధాన పాత్రదారిగా పేర్కొన్నారు. ఆయన్ను ఎ1 నిందితుడిగా సిఐడి కేసు నమోదు చేయడం పార్టీ వర్గాలను కలవరపర్చింది. శనివారం ఉదయం నంద్యాల నుంచి చంద్రబాబును సిఐడి అధికారులు రోడ్డు మార్గంలో తాడేపల్లికి తీసుకువచ్చారు. తాడేపల్లి వచ్చే సరికి సాయంత్రం 5.10 గంటలైంది. రాత్రి పొద్దుపోయే వరకు చంద్రబాబుకు బెయిల్ వస్తుందా? రిమాండ్‌కు తరలిస్తారా? అనే అంశంపై ప్రజల్లో చర్చ జరిగింది. అయితే చంద్రబాబును తెల్లవార్లూ విచారించి ఆదివారం ఉదయం కోర్టులో హాజరుపరుస్తారనే సమాచారంతో ఉత్కంఠ మరింత పెరిగింది.

చంద్రబాబు అరెస్టుపై జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలను, నాయకులు వేగంగా స్పందించారు. ఉదయం 6 గంటల నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిరసనలు ప్రారంభం అయ్యాయి. చంద్రబాబును అరెస్టు చేసి రోడ్డు మార్గంలో తీసుకురావడం వల్ల కార్యకర్తలు అడ్డుకున్నారు. ప్రధానంగా చిలకలూరిపేట నుంచి తాడేపల్లి వరకు అడుగడుగునా అడ్డగించడం వల్ల పలుచోట్ల పోలీసులు లాఠీఛార్జి చేశారు. పోలీసు అధికారులు చంద్రబాబు కాన్వాయ్ వెంట ఉరుకులు పరుగులు పెట్టారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు అరెస్టు టిడిపికి సానుభూతిని కల్గిస్తుందని ఆపార్టీ నాయకులు చెబుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఆర్థిక లావాదేవీల కుంభకోణం 2017-18లో జరిగితే ఇప్పుడు అరెస్టు చేయడం ఎమిటని టిడిపి వారు ప్రశ్నిస్తున్నారు.

చంద్రబాబు అరెస్టు వల్ల టిడిపికి సానుభూతి వస్తుందని మాకు తెలుసు... కానీ ఆయన అవినీతిని ప్రజల ముందు ఉంచడమే ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు అరెస్టు వల్ల ప్రతిపక్షంలో ఉన్న వారికి సానుభూతి రావచ్చుకానీ నిత్యం తాను నిప్పు అని చెప్పుకునే చంద్రబాబు బండారం బట్టబయలు చేశామని ఆయన చెప్పారు. మరో టిడిపి నాయకుడు మాట్లాడుతూ చంద్రబాబును జాతీయ రహదారిపై వందలాది కిలో మీటర్ల దూరం తీసుకురావడం తమ పార్టీకి ప్లస్ పాయింట్ అన్నారు. చంద్రబాబును అరెస్టు చేసి తీసుకువస్తున్నట్టు లేదు. ఆయన్ను ఒక జాతీయ నాయకుడిగా ఊరేగింపుగా తీసువస్తున్నట్టుగా ప్రజల నుంచి వెల్లువెత్తిన సానుభూతి ఇందుకు నిదర్శనమని మరికొంతమంది టిడిపి నాయకులు చెబుతున్నారు. టిడిపికి చెందిన ప్రధాన నాయకులందరిని ముందే గృహనిర్బంధం చేయడం, ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించినా కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి సిఐడి అధికారులు తీసుకువెళ్తున్న చంద్రబాబు కాన్వాయ్‌ను ఎక్కడికక్కడ అడ్డుకోవడం విశేషమని మరికొంత మంది నాయకులు అంటున్నారు. ఈ అరెస్టుకు వైసిపి రాజకీయంగా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని తటస్తవాదులు అభిప్రాయపడుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు పాత్ర కీలకంగా ఉంటే రెండేళ్ల క్రితమే అరెస్టు చేసి ఉంటే బాగుండేదని పలువురు వైసిపి నాయకులు అభిప్రాయపడుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

నేడు ఆర్యవైశ్య మహాసభ భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమావేశంలోమాట్లాడుతున్న గోపవరపు శివ తదితరులు

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సమావేశం ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు అరండల్‌పేట 6వ లైనులో ఐక్యఫంక్షన్ హాలులో జరుతుగుతుందని మహాసభ జిల్లా శాఖ అధ్యక్షులు గోపవరపు శివ తెలిపారు. కృష్ణనగర్‌లోని మహాసభ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి మహాసభ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు గుంటూరులో సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. సభకు ముఖ్యఅతిథిగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ, సదరన్ ట్రావెల్స్ ఎమ్‌డి ఆలపాటి కృష్ణమోహన్, జాతీయ కో-ఆర్డినేటర్ ఇల్లూరి లక్ష్మయ్య, రాష్ట్ర మాజీ అధ్యక్షులు జూలకంటి శ్రీనివాసరావు, దక్షిణ భారతదేశ మహిళా విభాగ అధ్యక్షులు కోరిపల్లి జయశ్రీ, మహాసభ ఎపి నార్త్ విభాగం అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, గ్రంధి ధనలక్ష్మీ, ఉపాధ్యక్షులు మద్ది రవీంద్ర బాబు తదితరులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఎం.రవీంద్ర బాబు, గార్లపాటి రవికిరణ్, చింతా నాగేశ్వరరావు, మద్దు సాంబశివరావు, తాడికొండ రాణి పాల్గొన్నారు.

సమస్యలు ధైర్యంగా ఎదుర్కోండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమస్యలు అనేవి ప్రతి ఒక్కరి కి ఏదురవుతాయని ధైర్యంగా ఎదుర్కోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. శనివారం సుశత హాలులో ప్రపంచం ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి మానసిక వైద్య విభాగం సంయుక్తకంగా ఆత్మహత్య ల అపోహలు, వాస్తవాలు అనే అంశం పై జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. సమస్యలు లేకపోతే జీవితం లేదని ప్రశ్న లేకపోతే సమాధానం ఉండదని ఆయన చెప్పారు. ప్రతిఒక్కరు నిరాశ నిస్పహ నుంచి యువత బయటకు రావాలని ఆయన సూచించారు. ఆత్మహత్య చేసుకుంటానని పిల్లలు తల్లితండ్రులను బ్లాక్ మెయిల్ కు పాల్పాడే పరిస్థితి వచ్చిందని ఆయన చెప్పారు. సమాజం లో యువత దడంగా ఉండాలని ఆయన చెప్పారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాజ్యోతి మాట్లాడుతూ మానసిక వ్యాధి తో బాధ పడుతున్న వారంతా సరైన చికిత్స కోసం ఆసుపత్రి కి రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డిఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్ వెంకట కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కత్యాయని పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో 3 రక్తనిధి కేంద్రాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్ మొదటి అంతస్థులో అత్యవసర ఆపరేషన్ దియేటర్ వద్ద మూడు రక్తనిధి రూమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆపరేషన్ థియేటర్‌ల (ఓటీ) వద్ద జరుగుతున్న పనులను ఆయన ఆయన పర్యవేక్షించారు. ఆపరేషన్ దియేటర్లన్ని ఒకేచోట ఉండటం వల్ల రక్తం కోసం వైద్యులు పాత భవనం ఆసుపత్రి వైపు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. సాధ్యమైనంత వరకు ఒటిల వద్ద రక్త నిధి ఉండాలన్న ఆలోచనతో మూడు రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. పొదిల ప్రసాద్ నుంచి పాత భవనం లోకి వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు వరకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ఆయన గుర్తు చేశారు. రెండు ఆపరేషన్ దీయేటర్ల నిర్మాణం పూర్తి కావస్తోందని ఆయన అన్నారు. 60 ఏళ్లలో ఆసుపత్రిలో ఒకే ఆపరేషన్ థియేటర్ ఉండేదని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన రూ.20 లక్షలతో రెండు ఆపరేషన్ థియేటర్‌లను నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ వై.రమేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి పాల్గొన్నారు.

సకాలంలో రక్తపరీక్షల నివేదికలు

ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యవసర ల్యాబ్‌లో రోగులకు అసౌకర్యం జరగకుండా రక్త పరీక్షల నివేదిక వెంటనే ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. పొదిల ప్రసాద్ బ్లాక్‌లోని అత్యవసర ల్యాబ్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ల్యాబ్‌కు వెళ్ళినప్పుడు అట్టే పెట్టెలు చిందర వందరంగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. అపరిశుభ్రమైన వాతావరణం కనిపించిందని పనికిరాని వస్తువుల తో నిండిపోయిందని

ఆయన చెప్పారు. గోడలపై స్టిక్కర్లు ఉండటం వల్ల రోగులకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. అసోసియేషన్ నేతలు గోడలపై కర పత్రాలను అంటించి అపరిశుభ్రం చేయవద్దని ఆయన సూచించారు. గత రెండేళ్ల నుంచి పనికిరాని యేనాలైజర్‌ను కూడా ఇరుకైనా గదిలో పెట్టారని వెంటనే తీసివేయాలని ఆదేశించారు.

ప్రజాధనాన్ని దోచుకున్నందుకే చంద్రబాబు అరెస్టు : వైసిపి

ప్రజాశక్తి-ఈపూరు

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ లో రూ. 300 కోట్లు దారి మళ్ళించిన కారణంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని సిఐడి పోలీసులు అరెస్టు చేశారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రం ఈపూరులో నూతన గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్ర భవనాన్ని శనివారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి హయాంలో వెలుగు పథకంలో అక్రమ మార్గంలో చంద్రబాబు వేల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. అవినీతిపరుడైన చంద్రబాబు ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని పదేపదే అవినీతి పరుడంటూ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. సంక్షేమ పాలనలో భాగంగా వివిధ పథకాల కోసం లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మండల పరిషత్ భవనం లేక ఇబ్బందులు పడ్డారని ఎనభై లక్షల రూపాయల నిధులతో నూతన భవన నిర్మాణం చేపట్టడం అభివృద్ధికి నిదర్శనం అన్నారు. నాలుగే ళ్లలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగినట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి టి.చౌడయ్య, సర్పంచ్ పి. చెంచయ్య, మండల వ్యవ సాయ అధికారి ఆర్ రామారావు, వైసిపి మండల కన్వీనర్ కె.దేవరాజ్, జి.వెంకట హనుమయ్య, కె.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఈపూరులో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ద్విచక్ర వాహనం దహనం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆరోగ్యపురంలో ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. బాధితుడు బి.గురుమూర్తి ఈ మేరకు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలో అభివృద్ధి పనులు చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు శనివారం గడపగడపకు మన ప్రభుత్వం రెండో రోజు కార్యక్రమంలో భాగంగా రేగుల మాన్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంటచింతలలో ఇప్పటివరకు 8.42 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని త్వరలో మరిన్ని పనులకు ఆమోదం లభించునుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య, ఉమా మహేశ్వర్ రెడ్డి ఎన్ భాస్కర్ రెడ్డి అధికారులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పుస్తకం మస్తిష్క వికాసం కూడా

ప్రజాశక్తి-గుంటూరు

పుస్తకం మనో నేస్తమని, సమాజ ఉద్ధరణకు ఊతమిస్తుందని, ప్రపంచాన్ని పరిచయం చేస్తూ, నూతన ఆవిష్కరణకు ఆజ్యం పోసేది పుస్తకమేనని అవగాహనా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పుస్తక పఠన దినోత్సవ కార్యక్రమంలో పుస్తకప్రియులు అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో నిశ్శబ్ద శక్తి రూపం-పుస్తకం అనే అంశంపై శనివారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ముప్పాళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ జ్ఞాన లోతులను పరిచయం చేస్తూ ప్రపంచ సమస్యలకు సరైన సమాధానం ఇవ్వగల మేథోనిధి పుస్తకమేనని అన్నారు. పుస్తక ప్రాధాన్యతను గుర్తించి పుస్తక పఠనానికి జీవనశైలిలో సింహభాగం కేటాయించడాన్ని ప్రోత్సహించే కృషిలో భాగంగా ప్రతి ఏటా సెప్టెంబరు 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జాతీయ పుస్తక పఠన దినోత్సవంగా పాటిస్తున్నట్లు చెప్పారు. పుస్తకం అక్షరాల కుప్ప కాదు, జ్ఞాన జ్యోతిని వెలిగించే ఇంధనం అని అన్నారు.విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ పుస్తకపఠనాభిరుచితో మేథో వ్యాయామం జరిగి చురుగ్గా తయారవుతారని అన్నారు. పుస్తక క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, పుస్తకాలు అపూర్వ వినోద, విజ్ఞాన కోవెలలుగా భావించాలని అన్నారు. ప్రపంచ మానవాళిని అక్షరాస్యులుగా, విద్యావంతులుగా మార్చగలిగే నిశ్శబ్ద శక్తి రూపం పుస్తకమేనని , పుస్తక పఠనాన్ని మహాయజ్ఞంగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలను రగిల్చేవారిని అడ్డుకోవాలి

'భావప్రకటన స్వేచ్ఛకు ఏర్పడిన ముప్పు'పై చర్చాగోష్టిలో ప్రముఖులు

ప్రజాశక్తి - విజయవాడ

సనాతన ధర్మంపై వ్యాఖ్యలు చేసిన ఉదయనిధి స్టాలిన్‌పై బిజెపి కాషాయి మూకల పాశవిక దాడిని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. మతోన్మాదుల చర్యలకు వ్యతిరేకంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన శనివారం నగరంలోని కస్తూరిబాయిపేట బెల్లం శోభనాద్రి గ్రంధాలయంలో 'భావప్రకటన స్వేచ్ఛకు ఏర్పడిన ముప్పు' అంశంపై లౌకిక, అభ్యుదయ, ప్రజాతంత్ర వాదులతో చర్చాగోష్టి జరిగింది. ఈచర్చాగోష్టిలో కుల వివక్ష, లింగ వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 14న లెనిన్ సెంటర్లో వైట్ బ్యానర్‌పై సంతకాల సేకరణ చేపట్టాలని నిర్ణయించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి. నటరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సాటి మనుషులను సమానత్వంతో చూడలేని, మార్పులేని మనోత్మాదుల వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. యువజన, విద్యార్థి, మహిళ, కార్మిక, ఉద్యోగ సంఘాలతోపాటు పలువురు మేధావులు మాట్లాడుతూ సనాతన ధర్మం ముసుగులో కుల మతాల ప్రాతిపదికన ప్రజలను విభజించి వివక్ష చూపే ఆచారాలు ఏ మతంలో ఉన్నా నిర్మూలించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయాలను తమిళనాడులో అభ్యుదయ రచయితల సంఘం సనాతన ధర్మంలోని అనాచారాలకు, అకత్యాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తోందన్నారు. సనాతన ధర్మ నిర్మూలన మహా సదస్సులో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు కొత్తవికావని, ఏడు దశాబ్దాల క్రితమే ఈ సనాతన మనుధర్మానికి చరమ గీతం పలకాలనే నినాదం ముందుకు వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మతోన్మాదులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అంటరానితనం, అసమానతలు, లింగ వివక్షలతో కూడిన సనాతన మనుధర్మాన్ని వదిలివేసి ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్, సామాజిక న్యాయ సూత్రాలు కలిగిన రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి విధేయులుగా పాలన చేస్తామని ప్రమాణం చేసి కేంద్రంలోని బిజెపి మంత్రులు ఇప్పుడు ఉదయినిధి స్టాలిన్ కొత్తగా వ్యాఖ్యానం చేసినట్లు పనిగట్టుకుని సనాతన ధర్మం ముసుగులో విద్వేషాలను రగిల్చేవారిని అడ్డుకోవాలని, దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కాషాయ మూకలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు లౌకిక, అభ్యుదయ, ప్రజాతంత్ర వాదులు మరింత ఐక్యంగా ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ చర్చాగోష్టిలో జనసాహితీ రాష్ట్ర అధ్యక్షులు దివికుమార్, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కె పోలారి, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ, విసికె పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంజి రామారావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎంవి సుధాకర్, జనజాగతి సేన జిల్లా అధ్యక్షులు కాసాని గణేష్, రెల్లి సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సీలం నాగేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి కొసనం రాము, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డివి రాజు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, DOKKU RAJ VEERESH YADAV, S/o DOKKU VENKATA SATYANARAYANA RAJU, Resident of Flat.No: 303, 3rd Floor, Lakshmi Srikara Grands Apartment, Annapurna Nagar, 3rd Line, West Side, Guntur, Guntur District-522034, AP, have changed my name from **DOKKU RAJJ VIRESH to DOKKU RAJ VEERESH YADAV.** Vide **Affidavit Dated 07.09.2023** Before Notary.

ప్రకటన

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 176/2020

బిట్వీన్ :

బాదం వెంకటేశ్వర్లు ....వాది

మరియు

బుంగ రామరాజు ... ప్రతివాది

ప్రతివాది : బుంగ రామరాజు, తండ్రి : పెద్ద వెంకటేశ్వర్లు, ప్రొప్రైటర్, వెంకటరమణ బార్ అండ్ రెస్టారెంట్, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా వేసి వుండుట వలన మీరు స్వతహాగా గానీ, లేక మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 4-10-2023న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరాలు తెలియపరచవలసినది. లేనియెడల మీకు పరోక్షంగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొనగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయడమైనది.

ఇట్లు

ఆర్.సాంబశివరావు

అడ్వకేట్, పిడుగురాళ్ళ.

ప్రకటన

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 120/2021

బిట్వీన్ :

1. ఉడత విజయలక్ష్మిమమ
2. ఉడత కరుణాకర్ .... వాదులు

మరియు

M/s శ్రీ లతిత జ్యూయలరీ అండ్ అదర్స్ ..ప్రతివాదులు

ప్రతివాదులు :

1వ ప్రతివాది : M/s శ్రీ లతిత జ్యూయలర్స్, పిడుగురాళ్ళ, రిప్ బై ఇట్స్ ఎ.జి.పి. కునాగు భాస్కరరావు, తండ్రి శ్రీ రంగయ్యన పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

2వ ప్రతివాది : కునాగు భాస్కరరావు, తండ్రి శ్రీ రంగయ్యన పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

3వ ప్రతివాది : కునాగు రవి ప్రసాద్, తండ్రి శ్రీ రంగయ్యన పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

5వ ప్రతివాది : కునాగు సునంద తండ్రి భాస్కరరావు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీ పై దావా వేసివుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 4-10-2023న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచ వలసినది. లేనియెడల మీకు పరోక్షమందు దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొనగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయటమైనది.

ఇట్లు

ఆర్.సాంబశివరావు,

అడ్వకేట్, పిడుగురాళ్ళ.

ప్రకటన

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.23/2020

బిట్వీన్ :

కటకం గంగాధర్ ... వాది

మరియు

M/s శ్రీ లతిత జ్యూయలర్స్ రిప్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ కునాగు భాస్కరరావు, మరియు 4 ఇతరులు ..ప్రతివాదులు

1వ ప్రతివాది : M/s శ్రీ లతిత జ్యూయలర్స్, పిడుగురాళ్ళ, రిప్ బై ఇట్స్ ఎ.జి.పి. కునాగు భాస్కరరావు, తండ్రి శ్రీ రంగయ్యన పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

2వ ప్రతివాది : కునాగు భాస్కరరావు, తండ్రి శ్రీ రంగయ్యన పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

3వ ప్రతివాది : కునాగు రవి ప్రసాద్, తండ్రి శ్రీ రంగయ్యన పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

5వ ప్రతివాది : కునాగు సునంద తండ్రి భాస్కరరావు, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో వాది పరిహారం నిమిత్తం మీ పై దావా వేసివుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ ది. 4-10-2023న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచ వలసినది. లేనియెడల మీకు పరోక్షమందు దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొనగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టువారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయటమైనది.

ఇట్లు

ఆర్.సాంబశివరావు,

అడ్వకేట్, పిడుగురాళ్ళ.

ఓటర్ల జాబితాను రాజకీయ కోణంలో చూడొద్దు

- సంక్షిప్త ఓటర్ల జాబిత సన్నద్ధం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి
- సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి
- సమీక్షలో పల్నాడు కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా కీలకమని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. అమరావతి మండలంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి బూత్ లెవల్ అధికారులతో కలిసి ఓటర్ల పరిశీలన చేశారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల జాబితా ను సన్నద్ధం చేయడంలో ఎక్కడా ఆరోపణలు, అవకతవకలకు తావులేకుండా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. అన్ని రాజకీయ పార్టీల వినతులను పరిగణలోకి తీసుకొని ఓటర్ల జాబితా ను సన్నద్ధం చేయాలని జిల్లా అధికారులను సూచించారు. పల్నాడు జిల్లాలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంక్షిప్త ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియ కు సంబంధించి అమరావతి

మండల రెవెన్యూ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ఈఆర్ ఓ లు, ఏఈఆర్ఓ లతో నిర్వహించారు. సంక్షిప్త ఓటర్ల జాబితా సర్వే జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను జిల్లా అధికారులను అడిగి తెలుసుకొని, అందుకు తగిన విధంగా తీసుకోవల్సిన చర్యలపై దిశా,నిర్దేశనం చేశారు. 28 మండలాలు, 7 నియోజక వర్గాలలలో ఎన్నికల నిర్వహణ అధికారులు గా కొనసాగుతున్న వారు నిష్పక్ష పాతంగా సర్వే ప్రక్రియ త్వరగా పూర్తిచేసి నివేదికను కలెక్టరేట్ కు పంపాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సహాకారంతో ఎక్కడా ఆరోపణలు లేకుండా అందరి సహకారంతో మెరుగైన ఓటర్ల జాబితా ను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సర్వే జరుగుతున్న క్రమంలో రాజకీయ పార్టీలకు చెందిన పోలింగ్ బూత్ లెవల్ ఎజెంట్ల సమక్షంలో వచ్చే ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. ఓటర్ల జాబితా లో మార్పులు, చేర్పులు, చని పోయిన వారి పేర్లను తొలగించడం, కొత్త ఓటర్ల ను చేర్చడం లో ఎక్కడా ఆరోపణలు రావడానికి వీలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జ్వరాలు రాకముందే జాగ్రత్త పడండి

జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్ర రత్నాకర్

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రవేంద్ర రత్నాకర్ చిలకలూరిపేట లో ఉన్న గుర్రాల చవిడి నందు శనివారం పర్యటించి, దోమల వ్యాప్తి నివారణ గురించి ప్రజలకు తెలియపరచారు. ఆయా ప్రాంతాలల్లో ఇంటింటికి తిరుగుతు డెంగ్యూ వ్యాధి లక్షణాలు,వాటి నివారణ చ ర్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన నీరు నిల్వ ఉన్నచోట్ల పారుదల ఉండాలని, గాబుల్లో, కుండీలలో, కాల్వల్లో నిరు నిల్వ ఉండకుండా తప్పని సరిగా చూసుకోవాలన్నారు. ఈ మలేరియా,డెంగ్యూ దోమలు సుమారుగా రెండు కిలో మీటర్ల దాకా ఎగరా కలవని,ఒకొక్క దోమ రెండు వందల దాకా గుడ్లు పెడుతుంది కనుక ఈ దోమల విషయంలో జాగ్రత్తలు పాటిం చాలన్నారు. నివారణకు దోమతెరలు, మస్కట్ కాయల్స్ వాడాలన్నారు. జ్వరాలు వచ్చిన తరువాత కాకుండా జ్వరాలు రాక ముందే జాగ్రత్తలు పడాలన్నారు. ఇంకా పలు జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట సబ్ యూనిట్ అధికారి ఆర్.సిహెచ్. నారాయణ,హెచ్ ఎస్ లు, ఎస్.వి. చలమారెడ్డి,ఎన్.శివయ్య, కె. దిలీప్, హెల్త్ అసిస్టెంట్లు, బి.ఎస్. కొటేశ్వరరావు, ఎస్.కె.జిలాని పాల్గొన్నారు.

దాచేపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం దాచేపల్లి లోని సిఐటియు ఆఫీసు నందు జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూనియన్ అధ్యక్షులుగా సామ్యూల్ కార్యదర్శిగా లాజర్ ను ఎనుకున్నారు. కమిటీ సభ్యులుగా ఏడు మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మాట్లాడుతూ కార్మికులకు చట్టాలలో ఉన్న వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా దాచేపల్లి మునిసిపాలిటీలో కార్మికుల హక్కులు అయిన చెప్పులు, డబ్బులు, నూనె ఇవ్వటం లేదని ఇప్పటినుంచి అయిన ఇవ్వకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆంజనేయ రాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలగపల్లి శ్రీను పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను ఈ ఆర్ ఓ డిప్యూటీ కలెక్టర్ కె శ్రీరాములు, వినుకొండ తహశీల్దార్ కిరణ్ కుమార్లు పరి శీలించారు. 99-వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గోనుగుంట్లవారి పాలెం నుండి నాగులవరం గ్రామం వరకు ఉన్న 16 పోలింగ్ స్టేషన్లను హేతుబద్ధీకరణకై పరి శీలించారని తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. ఎలక్షన్ క్లెయిమ్స్ కు సంబంధించిన సూచనలు చేసి ఈనెల 15 లోపు తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని వారు ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలను పరిశీలించినట్లు వివరించారు.

73 మంది గర్భిణులకు పరీక్షలు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం 73 మంది గర్భిణులకు పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు డాక్టర్ ఎన్ కష్ణారెడ్డి తెలిపారు ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ పథకం కింద ఈ పరీక్షలు చేశామన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి - మాచర్ల

దశాబ్దాల క్రితం ఈ కళాశాలలో చదువు కొని ఉన్నత స్థానాలకు ఎదిగిన పూర్వ విద్యా ర్థులు ఉదార స్వభావంతో కళాశాల అభివృద్ధికి పది లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందజేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు స్థానిక ఎస్ కే బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది 1977 నుండి 84 వరకు ఈ కళాశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు కళాశాల అభివృద్ధి కోసం సుమారు రూ.12 లక్షల విరాళాలను పంపించారు. నాక్ బృందం త్వరలో కళాశాల పరిశీలనకు వస్తున్నందున కళాశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు ఆనిధులలో 150 రైటింగ్ ప్యాడ్ లను, పది కంప్యూటర్లను పూర్వ విద్యా ర్థుల తరపున కొనుగోలు చేసి ఇచ్చారు ఈ సంద ర్భంగా జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలను వదిలి బయటకు వెళితే తిరిగి చూడని విద్యార్థులు ఎందరో ఉన్నారని కళాశాల అభివృద్ధికి నిధులు అవసరం అని తెలిసి పెద్ద మొత్తంలో నిధులు పంపడమే కాకుండా ఇక్కడకు వచ్చి కళాశాలలో మిత్రు లందరు కలిసి వేడుక చేసుకోవడం హర్షణీయ మన్నారు కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కళాశాల ఆవరణలోని స్థలాలు కొంత ఆక్రమణకు గురవుతున్నాయని తన దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరిస్తు న్నానని అన్నారు. కళాశాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు తన వంతు రూ.5 లక్షల రూపాయలు సహాయం అంది స్తానని చెప్పారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థిఎంఈఓ

ఎస్ కెబి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వేముల నాగయ్య అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రమీల, మున్సిపల్ చైర్మన్ చిన్న ఏసోబు ,పూర్వ విద్యార్థులు పోలవరం ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ బి సుధాకర్ బాబు, వ్యవసాయ సలహా మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు సాయి మర్కొండరెడ్డి, ఉమా మహేశ్వరరావు , దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రమణబాబు పుష్ప వర్ధన్, కె.ఆదినారాయణ, ఉప్పు ప్రసాదు కోలా నవజ్యోతి, కొప్పునూరు హెచ్ఎం హైవీ నాగమణి పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో గురువులే కీలకం

మండల విద్యాశాఖాధికారి అనంతవరం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సమాజాభివద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని సత్తెనపల్లి మండల విద్యాధికారి అనంతవరం శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించిన తొమ్మిది మంది గురువు లకు రోటరీ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు స్థానిక చరితారెడ్డి డిఫెన్స్ అకాడమీ నందు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేస్తున్న ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేస్తున్న రోటరీ క్లబ్‌కు అభినందనలు తెలియజేశారు. ఏకే హెూమియో కెర్ డాక్టర్ లేళ్ళ అయోధ్య కృష్ణ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన నవ రత్నాలకు తమ అభినందన తెలియజేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ బాపతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, బాలికలకు సైకిల్స్, పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, ఆర్థికంగా వెనుకబడిన వారికి తోడ్పాటు అందించడం అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిం చడం తమ బాధ్యత అని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన మిరియాల వెంకటేశ్వరరావు, ముత్తినేని శ్రీనివాసరావు, పెరుమాల పూర్ణచంద్ర రావు, పెరికల సుధారాణి, కోనంకి కిరణ్ కుమార్, బోరుబోతు స్వర్ణలత, ఏల్చూరి ప్రసన్నకుమారి, పొనుగుపాటి సయ్యద్ మస్తాన్, పంచల నాగవేణులను ఘనంగా సన్మానించారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వ హించారు. గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద వైఎస్సార్‌సీపీ యూత్ ఆధ్వర్యంలో బాణా సంచాకాలుస్తూ ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా పలు వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెకంట రామారావు, మండల కన్వినర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, ముడేల వెంకటేశ్వరరెడ్డి, పట్టణ టౌన్ యూత్ అధ్యక్షులు మందా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 234 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి యు. రామ్మోహన్ సమక్షంలో 234 కేసులు పరిష్కారం జరిగినట్లు భారతదేశం అధ్యక్షులు చాగంటి వీరాంజనేయులు చౌదరి తెలిపారు. 194 క్రిమినల్ కేసులు, 40 సీల్ కేసులు లక్ష్మీదారులతో రాజీమార్గం ద్వారా పరిష్కారం జరిగిందన్నారు. రాజీమార్గమే రాజమార్గమని, పక్షిదారులు రాజీ పడదగిన కేసులను పరిష్కరించుకొని విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ కు న్యాయవాదులు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉగ్గపట్టాల్సిందే...

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణం సిఎం నివాసం ఉండే ప్రాంతం.. ప్రతిరోజూ వందల సంఖ్యలో విఐపిలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. స్పందన తమ గోడు వెళ్లబోసుకోవడానికి నిత్యం రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు వస్తుంటారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు కాంట్రాక్టు లెక్చరర్లు, అసంఘటిత రంగ కార్మికులు, నిరుద్యోగులు తరలివస్తుంటారు. సామాజిక పింఛన్లు రాలేదని, సిఎం దగ్గరకు వెళ్లి అర్జీ ఇస్తే (తమ సొంత ఆస్తులు) తగాదాలు పరిష్కారం అవుతాయని, నిత్యం వందలాదిగా తాడేపల్లి వస్తుంటారు. వీరంతా ఒకటి రెండు రోజులు ఉండే విధంగా కొందరు ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న తాడేపల్లి ప్రాంతానికి వస్తున్నారు. బైపాస్‌రోడ్డు నుంచి సిఎం ఇంటి వరకు ఇటీవల వ్యాపార సంస్థలు కూడా పెరిగాయి. వ్యాపార లావాదేవీలు, సరుకుల కొనుగోలు కోసం నిత్యం సుమారు రెండు నుంచి మూడు వేల మంది ఈ ప్రాంతానికి వస్తున్నారు.

సిఎం నివాసం ఉండే ప్రాంతంలోని సెంటర్

ఇంత పెద్దఎత్తున ప్రజలు ఈ ప్రాంతానికి తరలివస్తున్నా వారికి కనీసం కాలకృత్యాలు తీర్చుకోవడానికి ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లేమీ చేయలేదు. ఫలితంగా కొంతమంది విజయవాడ బస్టాండ్‌కు వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుని వస్తున్నారు. మహిళల బాధ వర్ణణాతీతంగా ఉంటుంది. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అధికారులు చొరవ తీసుకుని దూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలను దృష్టిలో పెట్టుకుని మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన కాంట్రాక్టు లెక్చరర్లు ఇటీవల దాతలు నిర్మించిన కర్మకాండల షెడ్డును ఉపయోగించుకుని, తమ వెంట తెచ్చుకున్న ఆహారాన్ని తిని సేద తీరారు. తరువాత అసలు సమస్య వచ్చే సరికి గంటల తరబడి 'ఉగ్గపట్టాల్సి' వచ్చింది. ఎలాగోలా ఉందామనుకుంటే సిఎం ఇంటి సమీపంలో గుంపులుగా ఉండకూడదని చెప్పి అక్కడ నుంచి తరిమివేశారు. తమ సమస్యలు పరిష్కారానికి వస్తే సమస్య పరిష్కారం కాక తాము మరో సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని దూర ప్రాంత జిల్లాల నుంచి వచ్చిన వారు వాపోతున్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కూడా గంటల తరబడి ఎండలో నిలబడాల్సి వస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీ రాయడానికి నీడ కల్పించడంతో పాటు కాలకృత్యాలు తీర్చుకోవడానికి సౌకర్యాలు కల్పించాలని స్థానికులతో పాటు బాధితులు కోరుతున్నారు.

ఆవిష్కరణలో సాంబశివరావు తదితరులు

బొల్లిముంత వీరయ్య వచన కవిత పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక నందులపేట కవిరాజ పార్కులోని విజికే భవన్లో శనివారం నిర్వహించిన బొల్లిముంత వీరయ్య వచన కవిత పుస్తకావిష్కరణ సభ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లిముంత సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య రాజకీయ ప్రస్థానం, సాహితీ నేపథ్యాన్ని వివరించారు. 'ప్రకృతి ఒడి' శీర్షికన వీరయ్య పొందుపరిచిన కవితా సంపుటిపై బొల్లు లలితానంద ప్రసాద్ సమీక్షించారు. పుస్తక రచయిత బొల్లిముంత వీరయ్య కవిత సంపుటిపై వివరించారు. కార్యక్రమంలో జన సాహితి రాష్ట్ర అధ్యక్షులు దివి కుమార్, ప్రజా గాయకుడు బెనహర్, జన సాహితి సభ్యులు చందు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రోటరీ క్లబ్ సన్మానం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఉపాధ్యాయ దినోత్సవం, అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు ఆధ్వర్యంలో స్థానిక పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో శనివాఉం ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యమ్రకానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రోటరీ అసిస్టెంట్ గవర్నర్ వై.వేణుగోపాల్ మాట్లాడారు. సమాజ సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయుల సేవలు అమోఘమన్నారు. సమాజంలో అత్యున్నత స్థానంలో ఉన్న ఉపాధ్యాయులను గౌరవించుకోవడం అవసరమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎంఎం ఖుద్దుస్, సల్మా ఖాతూన్, జి.శివరామకృష్ణ, బి.శివకుమారి, ఎం.విజయలక్ష్మి, డాక్టర్ కె.శ్రీకాంత్, జి.చౌదరి, డాక్టర్ రవి రాకేష్‌దేవ్, కె.రోజా, కె.నాగరాజు, పి.విజయ సారథిని సత్కరించారు. క్లబ్ సెక్రెటరీ బి.రామారావు, సీనియర్ సభ్యులు పి.రవీంద్రనాథ్, కె.రామకృష్ణ, ఎన్.మేఘనాథ్, టి.భాను, జిఎంఎస్ గుప్తా, అమరేందర్, కె.శ్రీనివాస్, ఎమ్‌డి జిలాని పాల్గొన్నారు.

త్వరలో పలురకాల ఉద్యోగాల భర్తీ

జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

ప్రజాశక్తి - తాడికొండ

పారదర్శక పాలన అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తెచ్చిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. లాం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, వాటర్ ప్లాంట్‌ను ఆమె శనివారం ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలోనే పలు రకాల ఉద్యోగాలు భర్తీ చేయనుందని చెప్పారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ 14 ఏళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడూ పేదల గురించి పట్టించుకోలేదన్నారు. వైసిపి హయాంలో పారదర్శక పాలన ప్రజలచెంతకు వచ్చిందని, రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు రానున్నాయని అన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న హెనీక్రిస్టినా

చంద్రబాబు అరెస్టు శుభ పరిణామం

అనంతరం క్రిస్టినా విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు అరెస్టు శుభపరిణామమని, దేశంలో న్యాయం, ధర్మం ఇంకా బతికే ఉన్నదని అనడానికి ఇదొక ఉదాహరణని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో రూ.371 కోట్ల అవినీతికి పాల్పడ్డారని, ఆయన 40 ఏళ్ల రాజకీయ జీవితమంతా అవినీతి కంపని దుయ్యబట్టారు. 70 ఏళ్ల వయసులో తనకు బీపీ, షుగర్ ఉందని చంద్రబాబు అంటున్నారని, అలాంటి వ్యక్తి సిఎంగా ఎలా పనికి వస్తారని ప్రశ్నించారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే న్యాయస్థానాలకు వెళ్లారని విమర్శించారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ సిహెచ్.పూర్ణచంద్రరావు, బి.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.రంగారావు, ఆర్.దివ్య, బి.సాయిప్రసాద్, టి.శివన్నారాయణ, జి.వెంకట్, జి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణురాలు డాక్టర్ చంద్రిక రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

చిన్న సమస్యను ఎంతో పెద్దగా ఊహించుకొని జీవితాన్ని అర్ధాంతరంగా ముగించటం శ్రేయస్కరం కాదని, సమస్యకు పరిష్కారాన్ని కనుక్కోవడం ద్వారా విలువైన జీవితంలో అనేక కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు పొందొచ్చని ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ చంద్రికరెడ్డి పేర్కొన్నారు. ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జివిఆర్ అండ్ ఎస్ మహిళా కళాశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఫౌండేషన్ డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ 2020 జనవరిలో డాక్టర్ ఈదా శామ్యూల్ రెడ్డిచే ప్రారంభించబడిన 'స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో మూడున్నరేళ్లలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, తదితర కళాశాలల పది లక్షల మంది విద్యార్థులకు జీవిత పరమార్థాలను తెలియజేస్తూ ప్రముఖులతో అవగాహన కార్యక్రమాల నిర్వహించామన్నారు. తద్వారా 600 మంది విద్యార్థులు ఆత్మహత్యల ప్రలోభాల నుండి బయటపడ్డారని చెప్పారు. శనివారం గుంటూరు నగరంలో జివిఆర్ కళాశాలతో పాటు విజన్ కళాశాల, స్కాలర్స్ స్టడీ సర్కిల్‌లలో అవగాహన తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సామ్యూల్‌రెడ్డి సారథ్యంలో వచ్చేనెల 10వ తేదీ వరకు నెలరోజులపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 500 కళాశాలల్లో 'జీవితం ఎంతో అమూల్యం-ఆత్మహత్యలు పరిష్కారం కాదు' అంశంపై విద్యార్థులను చైతన్యవంతం చేసే కార్యక్రమం కొనసాగుతాయని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ గౌరవ డైరెక్టర్ డాక్టర్ పి.కిషోర్‌కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.చిరంజీవి వి.రామానుజమ్మ, పున్నయ్య, పి.శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ జి.సునీల్, నాగరాజు, నరసింహారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రికరెడ్డి

లోక్ అదాలత్‌లో 110 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. క్రిమినల్ కేసులు 73 , సివిల్ కేసులు 17, పిఎల్‌సి కేసులు 20 పరిష్కరించగా కక్షిదారులకు రూ.38.94 లక్షల లబ్ధి చేకూరినట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ఎం.సత్య కుమారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ షరీఫ్ తెలిపారు.

విధులు చేపట్టిన నూతన సిఐ మల్లికార్జునరావు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ నూతన సిఐగా వి.మల్లికార్జునరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో తాడేపల్లి, చీరాలలో పనిచేశారు. నూతన సిఐను ఎస్‌ఐలు కోటేశ్వరరావు, మహేంద్ర, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

షైన్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక గంగానమ్మపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన షైన్ దంత వైద్యశాలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శనివారం ప్రారంభించారు. విద్య, వైద్య రంగాల్లో తెనాలి దినదినాభివృద్ధి చెందటం ఈ ప్రాంత వాసుల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటుచేసిన దంత వైద్యశాల సేవలను పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశాల అధినేత డాక్టర్ కె నాగసాయిరెడ్డి, డాక్టర్ కె.మోహన మాట్లాడుతూ దంత వైద్య చికిత్సలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక పరికరాలు, సేవలపై వివరించారు. కార్యక్రమంలో కేర్ డెంటల్ వైద్యశాల వైద్యులు డాక్టర్ అనిల్, సంజీవి దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ శరత్ కుమార్, తెనాలి దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ విజయ్‌సాయి, చంద్ర డెంటల్ వైద్యశాల వైద్యులు మురళీకష్ణ, కె.గోపిరెడ్డి, గజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

అర్హులైన నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ప్రమోషన్ ఇవ్వాలని, వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, పూర్వపు సర్వీస్ కూడా లెక్కలోకి తీసుకోవాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రాష్ట్ర ఎయిడెడ్ కాలేజీస్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెదనందిపాడు పిఎఎస్ కళాశాలలో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో నిర్వహించారు. సమావేశానికి సంఘ రాష్ట్ర అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా నాయకులను సత్కరించారు.


మాట్లాడుతున్న హుస్సేన్

చంద్రబాబు అరెస్టుపై నిరసనల వెల్లువ

చిలకలూరిపేటలో ఉద్రిక్తత

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నంద్యాలలో అరెస్టు చేసి విజయ వాడ తీసుకెళుతున్న సందర్భంగా మార్గమధ్యంలో చిలక లూరిపేటలో శనివారం కొంత ఉద్రిక్త వాతావరణం నెల కొంది. చంద్రబాబు ప్రయాణిస్తున్న వాహనం స్థానిక ఎం ఆర్‌టి సెంటర్ వద్దకు చేరుకోగానే టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో ఒక్క సారిగా రోడ్డుపై కి వచ్చారు. ఇది ప్రధాన రహదారి (జాతీయ రహదారి నం.16) కావడంతో సుమారు ముప్పావు గంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయిది. చివరకు, చంద్రబాబునాయుడే సర్ది చెప్పడంత కార్యకర్తలు వాహనానికి దారి ఇచ్చారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఎఎంజికి కొంచెం దూరంలో టైర్లను కార్యకర్తలు తగులబెట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ను చెదర కొట్టే క్రమంలో ఎస్.పి. మీడియా కవరేజ్ చేస్తున్న ప్రముఖ మీడియా విలేకరిపై లారీఛార్జి జరిగింది.

ఆరోపణలు కాదు ఆధారాలతోనే అరెస్టు

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ లో రాజకీయ కోణం లేదని స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి రూ. 371 కోట్ల కుంబ కోణంలో అన్ని ఆధారాలను సేకరించి ప్రజల సొమ్ము లూటీ చేయడం వల్లే చట్ట ప్రకారం అరెస్ట్ చేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు ధనార్జన ధ్యేయంగా పనిచేశారని స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో ఆధారాలతో సహా నిర్ధారించి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారన్నారు. దోచుకున్న డబ్బుని చంద్రబాబు విదేశాలకు తరలించి, షెల్ కంపెనీల ద్వారా మళ్ళీ వెనుకు తెచ్చి సొమ్ము చేసుకున్నారన్నారు. రూ 3400 కోట్ల స్కిల్ డెవలప్మెంట్ పేరిట అతిపెద్ద మోసానికి పాల్పడి అధికారులతో సంబంధం లేకుండా చంద్రబాబు నిబంధనలకు విరుద్ధంగా ఫైల్ రన్ చేసి క్యాబినెట్ సమావేశంలో పెట్టారని ఫైల్ పద్ధతి ప్రకారం కాకుండా చేసి అవినీతి సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. మంత్రుల సమక్షంలో తీసుకున్న నిర్ణయానికి విరుద్ధంగా జీవోను విడుదల చేశారని చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే చీఫ్ సెక్రటరీ ఆమోద ముద్ర వేశారన్నారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు తానే టిడిపి వ్యవస్థాపకుడు అనే విధంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవాచేశారు. సిఐడి , ఎన్ఫోర్స్మెంట్ , ఇంటెలిజెన్స్, ఐటి అన్ని శాఖలు చంద్రబాబు అవినీతికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేశారని అన్ని శాఖల అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేసిన తర్వాతే చంద్రబాబు పాత్ర ఉందని నిర్ధా రించారన్నారు. చంద్రబాబు అరెస్ట్ ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు పురంధేశ్వరి ఖండిస్తున్నాం అంటున్నారని చంద్రబాబు విషయంలో వైసిపిని విమర్శించే నైతిక హక్కు పురంధేశ్వరికి లేదన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ/ఈపూరు

రాష్ట్రంలో సైకో జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక అరాచకం పాలనను ఎండగట్టి ప్రజల వద్దకు తీసుకెళ్తూ ప్రజా పోరాటం చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రజా ఆదరణ వస్తుందని ఓర్వలేక కానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటమి తప్పదని భయంతో ఎటువంటి తప్పు చేయని చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. ఈపూరు మండలం ఎ.ముప్పాళ్ళ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో ఉన్న జీవీ ఆంజనేయులును వినుకొండ పోలీసులు శనివారం ఉదయం నిర్బంధించే ప్రయత్నం చేయగా ఆయన ఈపూరుకు చేరుకొని టిడిపి శ్రేణులతో కలిసి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర హైవేపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆంజనేయులును ఈపూరు ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ హౌస్ అరెస్ట్ చేశారు. అయితే, పోలీసుల కళ్లు కప్పి ద్విచక్ర వాహనాలపై జీవి ఆంజ నేయులు ఈపూరు చేరుకుని గ్రామ సెంటర్‌లో, కారంపూడి-వినుకొండ ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ

నరసరావుపేటలోని టిడిపి కార్యాలయం ఎదుట ...

క్రమంలో వినుకొండ రూరల్ సీఐ సుధాకర్ జీవి ఆంజ నేయులును అరెస్టు చేసే ప్రయత్నం చేయగా నాయకులు అడ్డుకున్నారు. కొద్దిసేపు నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. తీవ్ర ఉద్రిక్త పరి స్థితుల నడుమ ఆంజనేయులును అదుపులోకి తీసుకొని బండ్లమోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వినుకొండకు చేరుకుని నిరసన చేపట్టారు. మొదట ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన టిడిపి శ్రేణులు అక్కడ నుండి ప్రదర్శనగా నినాదాలు చేసుకుంటూ శివయ్య స్తూపం సెంటర్ కు చేరుకొని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. సుమారు 3 గంటలపాటు నిరసన తెలపడంతో నలువైపులా భారీగా వాహనాలు నిలిచి పోయాయి. వినుకొండ పోలీసు రంగ ప్రవేశం చేసి నిరసన కార్యక్రమాన్ని విరమింపజేయాలని అడ్డుకునే ప్రయత్నం చేయగా టిడిపి శ్రేణులకు, పోలీసుల మధ్య వాగ్వావాదం జరిగింది. బేషరుగా చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినుకొండ ప్రధాన రహదారుల్లో టిడిపి శ్రేణులు వేలాదిగా జెండాల చేత బోని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. **పల్నాడు జిల్లా:** టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ఎదుట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు నిరసన చేపట్టారు. తెల్లవారుజామున ప్రకాష్ నగర్ లోని డాక్టర్ చదలవాడ ఇంటి వద్ద పోలీసులు గృహ నిర్బంధం చేశారు. తాను హాస్పిటల్ కు వెళ్లాల్సిందేనని పట్టుబట్టి గుంటూరు రోడ్డులోని హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న టిడిపి శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి గడియార స్తంభం సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలను దహనం చేశారు. మండల కేంద్రం రొంపిచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల హైవే రోడ్డుపై టిడిపి నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేశారు. ఆయా ఘటనలలో టిడిపి నాయకులకు, పోలీ సులకు వాగ్వివాదం జరిగింది. అనంతరం టిడిపి నాయకులను అరెస్టు చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. రొంపిచర్ల మండలంలో అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి పరిధిలోని విప్పర్ల, మర్రిచెట్టు పాలెం, సంతగుడిపాడు, రొంపిచర్ల, సుబ్బయ్య పాలెం అడ్డరోడ్డు, వీరవట్నం, అన్నవరప్పాడు ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద తన అనుచరులతో రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు నల్లపాటిని పక్కకు లాగి కాన్వాయ్ ను తరలించారు. **ముప్పాళ్ల:** అక్రమ అరెస్టుల చర్యను ఉపసంహరించుకో వాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు భారీ స్థాయిలో నర్సారావుపేట,సత్తెనపల్లి ప్రధాన రహదారి పై బైఠాయించి దర్నా చేశారు. ఈ సందర్భంగా కిలోమీటర్ చోప్పున ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎస్ఐ కిషోర్ బాబు రోడ్డు పై బైఠాం ఌంచిన టిడిపి శ్రేణులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. **నకరికల్లు:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అద్దంకి నార్కెట్ పల్లి వై జంక్షన్ వరకు పాదయాత్ర నిర్వహించి ధర్నా చేపట్టారు. ధర్నా వల్ల రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. **పెదకూరపాడు:** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై కూర్చొని టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నిరసనకు అనుమతులు లేవని ఎస్సై వెంకట్రావు అడ్డుకునే ప్రయత్నం చేయబోగా టిడిపి శ్రేణులు తీవ్రంగా ప్రతిఘటించాయి. **సత్తెనపల్లి టౌన్:** స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బాడ్జీలు ధరించి టిడిపి లీగల్ సెల్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వై.రామస్వామి, టిడిపి రాష్ట్ర నాయకులు చౌట శ్రీనివాసరావు , రాజుపాలెం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్యను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద ధర్నా చేస్తున్న టిడిపి నేతలను అరెస్టు చేశారు. మొత్తం 16 మందిని అదుపులోకి తీసుకొని సాయంత్రం వ్యకిగత పూచీకత్తుపై విడుదల చేసి నట్లు పోలీసులు తెలిపారు. **క్రోసూరు:** క్రోసూరు మండల కేంద్రంలో టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. పోలీసులు, టిడిపి నాయకులు మధ్య ఘర్షణ నెల కొంది. **కారంపూడి:** మండలంలోని టిడిపి శ్రేణులు కారంపూడి

ఈపూరులో..

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అక్కడి నుంచి బయలుదేరిన టిడిపి శ్రేణులను పోలీసులు అడ్డగించడంతో తోపులాట జరిగింది. స్థానిక చర్చి ఎదురుగా సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. అక్కడ నుండి బయలుదేరి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. **పిడుగురాళ్ల :** పట్టణంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు చంద్రబాబునాయుడు అరెస్టు నిరసనగా ధర్నా నిర్వ హిస్తుండగా పట్టణ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. పిడుగురాళ్లలోని చింతల పూడి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించారు. అయితే, ఆమరణ నిరాహార దీక్షలకు భంగం కలిగించిన పోలీసులు, అశోక్‌కుమార్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. **నాదెండ్ల:** మండలంలోని సాతు లూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంటూరు-కర్నూలు రహదారిపై, సాతులూరు ఎన్టీఆర్ సెంటర్ వద్ద, కనపర్రు కార్యకర్తలు చిలకలూరిపేట నరసరావుపేట రహదారిలో బావి వద్ద టైర్లు కాల్చి నిరసన వ్యక్తం చేశారు. పెదకూరపాడు: పెదకూరపాడులో కాగడాల ర్యాలీ నిర్వ హించారు.

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. రెంటచింతల: టిడిపి నాయకులు మాచర్ల-గుంటూరు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. తనకు లాగే ప్రతి ఒక్కరు జైలుకు పోవాలని జగన్ కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

'ప్రజాస్వామ్యానికి చీకటి రోజు'

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చంద్రబాబునాయుడు అరెస్టును మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. స్థానిక పండరీపురం లోని తన నివాసంలో గృహ నిర్బంధంలో ఉన్న పుల్లారావు విలే కరులతో మాట్లా డుతూ శనివారం తెల్లవారు జామునే పోలీసులు తనను గృహనిర్బంధించారని చెప్పారు.

ప్రజాస్వామ్య విరుద్ధం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో వైసిపి పతనం ప్రారంభ మైం దని టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన విలేకరుల మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్ది, అవినీతి మరక లేని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఖ్యాతి గడిం చారన్నారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజాస్వామ్య విరుద్ధంగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇరికించి అరెస్టు చేయడం దారుణమన్నారు.

చంద్రబాబు అరెస్టు అనైతికం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయడం నైతికమని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం ఆయన విలే కరు లతో మాట్లాడుతూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ, జగన్ అవినీతిని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు నమోదు చేయడం అక్రమముగా అరెస్టు చేయటం పరి పాటిగా మారిందన్నారు.

కక్ష సాధింపు చర్య తగదు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చంద్రబాబునాయుడుని అర్ధరాత్రి చట్ట వ్యతిరేకంగా అరెస్టు చేయడం అక్రమం అని సత్తెనపల్లి టిడిపి లీగల్ సెల్ నాయకులు, పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ మేరకు సత్తెనపల్లి ఎన్.టి.ఆర్ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ అధ్యక్షులు ఎమ్.వి చలపతి రావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు సీఎం జగన్మోహన ఒడ్డి కక్ష సాధింపు చర్యకు నిదర్శనం అన్నారు. సీనియర్ న్యాయవాదులు అనుమోలు జయరాం, బి.ఎల్ చిన్నయ్య, పల్నాడు అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. సమావేశంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు,నాయకులు ఫీలా సాంబశివరావు బుడగాల సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై భగ్గుమన్న శ్రేణులు

తాడేపల్లి మండలం కుంచనపల్లిలో

తాడేపల్లి పట్టణం ఉండవల్లిలో

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో గుంటూరు జిల్లాలో ఆ పార్టీ శ్రేణులు భారీ నిరసనలు చేపట్టాయి. పలుచోట్ల ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలతోపాటు దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఇందులో భాగంగా **తాడేపల్లి రూరల్** కుంచనపల్లిలోని టిడిపి కార్యాలయం వద్ద నుండి జాతీయ రహదారి వరకు మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పలువుర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా చంద్రబాబును సిట్ కార్యాలయానికి రోడ్డు మార్గంలో తెస్తున్నారనే సమాచారంతో ప్రాతూరు రోడ్డు, కుంచనపల్లి వద్ద భారీగా టిడిపి శ్రేణులు చేరుకోవడంతో పోలీసు బలగాలు మోహరించాయి. టిడిపి శ్రేణులు ప్రాతూరు రోడ్డు వైపు నుండి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై బైఠాయించారు. ప్రాతూరు రోడ్డు వద్ద పోలీసులు బారీకేడ్లను ఏర్పాటు చేసి వాహన రాకపోకలను నిలిపివేశారు. దీంతో వాహనదార్లు, ప్రయాణికులు ఇబ్బందులను పడ్డారు. అరెస్టయిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.సుబ్బారావు, నాయకులు డి.జ్యోతిబస్, పఠాన్ కాసింఖాన్, కె.మధుసూదనరావు, వి.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, జానీ ఖాన్, ఎ.సుబ్రహ్మణ్యం, డి.కృష్ణ, కె.రమేష్, కె.సాంబశివరావు, సిహెచ్.సురేష్, విభీముడు, కె.నాగేశ్వ రరావు, బి.రవితేజ, ఎస్.బుజ్జి ఉన్నారు. **తాడేపల్లి పట్టణం** ఉండవల్లి సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. టైర్లు దహనం చేశారు. అక్కడ నుంచి నిరసన తెలియజేయడానికి డిజిపి కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లారు. టిడిపి పట్టణ అధ్యక్షుల వి.వెంకట్రావు, ఐభాస్కర్, డి.దాసు, ఎం.గోపాలరావు, ఎ.కుసుమ పాల్గొన్నారు. **మంగళగిరి**లోని అంబేద్కర్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలు ధరించి, టైర్లు తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్యను, పట్టణ అధ్యక్షులు దామర్ల రాజును హౌస్ అరెస్ట్ చేశారు. అంబేద్కర్ సెంటర్లో నిరసన సందర్భంగా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి పి.శ్రీనివాసరావు పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. సాయంత్రం పాత మంగళగిరి సమీపంలో జాతీయ రహదారిపై టిడిపి కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయకు అడ్డుపడి బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తెనాలి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో టైర్లు కాల్చారు. నాయకులు టి.జానకి దేవి, ఎ.భూలక్ష్మి, రియాజ్, జి.దుర్గారావు, రాఘవ, కె.అంకమ్మరావు, సుభాని, ఎస్.రామారావు, ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు. అరెస్టయిన శ్రీనివాసరావును మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.పకీరయ్య స్టేషన్‌లో పరామర్శించారు. నాయకులు నందం అబద్ధయ్య, డి.రాజు, కె.అంకమ్మరావు, జి.ధనుంజయరావు, జి.పిచ్చిరెడ్డి, జి.రవి, కె.రాజా, టి.పార్ధసారథి పాల్గొన్నారు. **పెదనందిపాడు**లోని నిరసన ప్రదర్శన చేశారు. టిడిపి మండల అధ్యక్షులు వి.సుబ్బారావు, సిహెచ్ సత్యహర్ష, ఆర్.శివరామకృష్ణయ్య పాల్గొన్నారు. **తెనాలిలో** టిడిపి కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకుభారీ బైక్ ర్యాలీ చేశారు. అనంతరం సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మార్కెట్ వంతెనపైనా దిష్టిబొమ్మను దహనం చేశారు. టిడిపి బంద్ పిలుపుతో పలు దుకాణాలనూ మూసివేశారు. ఆర్టీసీ డిపో నుంచి బస్సులను ముందుగానే అధికారులు నిలిపివేశారు. శనివారం రాత్రి గాంధీచౌక్‌లో మానవహారంగా ఏర్పడి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. నాయకులు టి.హరిప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, ఎం.విజయ్‌కుమార్, కె.శ్రీనివాసరావు, జె.సరళ, ఎ.జయలక్ష్మి, గౌసియా బేగం, పి.రమ్య, జె.మహేష్, ఎన్.రమేష్, ఎ.శరత్‌బాబు, మహమ్మద్ పైనే భోజనం చేశారు. మధ్యాహ్నం నుంచి అక్కడే టెంట్ వేసి సాయంత్రం వరకు నిరసన కొనసాగించారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. పి.వేంకటేశ్వరరావు, పి.సునీల్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. నాయకులు ధనేకుల సుబ్బారావు, కాటా అప్పారావు, పువ్వాడ సుధాకరరావు పాల్గొన్నారు. మందడం, పెదపరిమిలోనూ నిరసన తెలిపారు. పులి చిన్నా, మరికొందరిని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. రాయపూడిలోని సీడ్ యాక్సెస్ రోడ్డుపై కంభంపాటి శిరీష ఆధ్వర్యంలో సిఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. **దుగ్గిరాల**లో టిడిపి కార్యాలయం నుండి గ్యాస్ కంపెనీ వద్దకు ప్రదర్శన చేశారు. తెనాలి - విజయవాడ రహదారిపై బైఠాయించి దిష్టిబొమ్మను దహనం చేశారు. జి.వెంకటరావు, వి.శ్రీకృష్ణ ప్రసాద్, కె.శ్రీఅనిత, నిజాముద్దీన్, టి.సీతారామయ్య, కుసుమకుమారి, బాషా, హర్ష, వి.ఝాన్సీ, ఎన్.రవి, కె.నరసింహారావు పాల్గొన్నారు. **కాకుమానులో** రహదారిపై బైఠాయించారు. నాయకులు ఎన్.అగస్టీన్ మాట్లాడారు. **చేబ్రోలు**లో టిడిపి మండల అధ్యక్షులు మైలా రామరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. **పొన్నూరు** పట్టణంలో జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశ్శారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌ను పోలీసులు ముందుగానే గృహ నిర్బంధం చేశారు. మరికొందర్ని అరెస్టు చేశారు.

తెనాలిలో

తుళ్లూరు మండలం రాయపూడిలో

దుగ్గిరాలలో

ఖుద్దూస్, కె.నాగభూషణం, వి.మురళి, డి.అనిత, బి.అరుణ పాల్గొన్నారు. **తుళ్లూరు**లో ఉదయం 7 గంటలకే రోడ్ల పైకి వచ్చి నిరసన ప్రదర్శన చేశారు. హోటళ్లు, దుకాణాలు, సినిమా హాలు, పాఠశాలలు మూసి వేయించారు. లైబ్రరీ సెంటరులో మానవహారంగా ఏర్పడ్డారు. టెంట్ వేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో రహదారిపై మధ్యాహ్నం వరకూ బైఠాయించారు. రోడ్డు

బస్సు అద్దాలు ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - తెనాలి : ఆర్టీసీ బస్సు అద్దాలను ధ్వంసం చేసిన కేసులో వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ త్రీ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ శనివారం మార్కెట్ కూడలిలో టిడిపి శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐతనగర్‌కు చెందిన టిడిపి కార్యకర్త కాకుమాను రాము ట్రాఫిక్‌లో నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సు అద్దాలను పగలగొట్టాడు. డిపో మేనేజర్ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

అతి పెద్ద మోసగాడు చంద్రబాబు : ఎమ్మెల్యే రోశయ్య

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : చంద్రబాబు నాయుడు మోసం చేయడంలో ఆరితేరిన వాడని ఎమ్మెల్యే కిలారు వెంకటరోశయ్య విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థకు ప్రభుత్వ ధనం తన వాటా కింద షెల్ కంపెనీలకు రూ.371 కోట్లు జమ చేసి వాటిని తిరిగి చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలను తెలివిగా మోసం చేసే నాయకుల్లో చంద్రబాబు మొదటి స్థానంలో ఉంటారని, కంపెనీలకు ప్రభుత్వం ద్వారా పంపిన ధనాన్ని విదేశాలకు పంపించి వాటిని కంపెనీల ద్వారా డబ్బును స్వాహా చేశారని విమర్శించారు.

మాట్లాడుతున్న వాసిరెడ్డి విద్యాసాగర్

వివిఐటిలో ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

పెదకాకాని మండలం నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యకు చిరునామాగా వివిఐటి ఉందన్నారు. సీమెన్స్ ఎక్సెలెన్స్, ఏపీ ఎస్ ఎస్ డి సి నోడల్ కేంద్రం, గూగుల్ కోడ్ ల్యాబ్ ను పూర్తి స్థాయిలో విద్యార్థులు ఉపయోగించుకోవడం ద్వారా వారి నైపుణ్యాలను పెంచుకుంటున్నారన్నారు. కళాశాల జాయింట్ సెక్రెటరీ మామిడిపల్లి శ్రీకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఉన్న వసతి, అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి, డీన్ డాక్టర్ వై కుమార్ స్వామి, డాక్టర్ కె.గిరిబాబు, సెక్రటరీ బదరీ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరహరి

లక్ష్మారెడ్డి జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి-గుంటూరు

డిటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మారెడ్డి సంస్మరణ సభ స్థానిక కొరిటపాడులోని ఆర్‌సిఎం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరహరి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి ఎన్వీ రమణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మధు, జార్జి, వరుణ్‌కుమార్, జి.చంద్రశేఖర్, శ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయ క్రాంతి పత్రిక ప్రధాన సంపాదకులు రత్నం, ఏసోబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ లక్ష్మారెడ్డి డిటిఎఫ్ నిర్మాణ కృషితోపాటు, సమాజంలోని వివిధ రంగాల ప్రజల సమస్యల పరిష్కారం కోరుతూ జరిగిన ప్రజా సంఘాల పోరాటాల్లో పాలుపంచుకున్నారన్నారు. ఉపాధ్యాయులకు లక్ష్మారెడ్డి ఆదర్శమన్నారు. ఆర్‌సిఎం ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. మొదటి ఎపిటిఎఫ్ లో పనిచేసి, 1999లో డిటిఎఫ్‌ను ఏర్పాటు చేసి, డిటిఎఫ్‌కు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారన్నారు. చనిపోయే వరకూ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే జీవితం గడిపారన్నారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ శ్రేణులు, లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు ఆయనకు నివాళులర్పించారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అగస్టీన్ కోరారు. దీనికోసం ఈనెల 15న నిర్వహించే చలో విజయవాడను జయప్రదం చేయాలని కోరుతూ ఆటోనగర్ ఆటో యూనియన్ స్టాండ్ వద్ద సొలస వెంకటేశ్వరావు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అగస్టీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1952 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు రూ. 3685 కోట్ల నష్టానికి గురయ్యారని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎం.గురువారెడ్డి, ఎం.శివ, ఎన్.రామిరెడ్డి, కె.హనిమిరెడ్డి, ఆర్.రాములు పాల్గొన్నారు.

నిత్య అన్నదానానికి రూ.50 వేల విరాళం

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

స్థానిక దేవస్థానంలో నిత్య అన్నదానానికి రేపల్లెకు చెందిన దాసరి బాబు జ్ఞాపకార్థం ఆయన భార్య సూర్యశ్రీ రూ.5 వేల విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని శనివారం అందించినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

విరాళం ఇస్తున్న దాసరి సూర్యశ్రీ

పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించండి

- పైర్లు ఎండిపోతున్నా పట్టించుకోని పాలకులు
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి : రైతు సంఘం

ఏపూరి గోపాలరావు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, పైర్లు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు అన్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పల్నాడును కరువు జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని, సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో కోటప్పకొండ రోడ్డులోని సంఘం జిల్లా కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడారు. సాగర్ ఆయకట్టు కింద నీటిని విడుదల చేయడం లేదని ప్రభుత్వం ప్రకటించడం రైతులకు మింగుడు పడటం లేదన్నారు. ఇటీవల తాము పొలాలను పరిశీలించామని, ఎండిన పైర్లను చూపి రైతులు కన్నీరు పెట్టుకున్నారని తెలిపారు. అయితే ప్రజాప్రతినిధులు మాత్రం పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పలేదని విమర్శించారు. జిల్లాలో పంట సాగు లక్ష్యం 5.12 లక్షల ఎకరాలు కాగా ప్రస్తుతం 1.49 లక్షల ఎకరాలే సాగైందని, దాదాపు 3.24 లక్షల ఎకరాల్లో ఏం సాగు చేయాలో రైతులకు అంతుబట్టక బీడుగా పడుందని తెలిపారు. పత్తి సాగు గతంతో పోలిస్తే 2.64 లక్షల ఎకరాలకు గాను 1.33 లక్షల ఎకరాల్లోనే సాగైందని, వరి సాగు 1.16 లక్షల ఎకరాలకు గాను 7220 ఎకారల్లో వేశారని, కంది సాధారణ విస్తీర్ణం 48 వేల ఎకరాలకు గాను 4 వేల ఎకరాలే సాగైందని వివరించారు. ఈ పైర్లు కూడా వర్షాల్లేక ఎందు దశకు చేరాయని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలో 28 మండలాలకు గాను 10 మండలాల్లో సాధారణ వర్షపాతం, 18 మండలాల్లో లోటు వర్షం నమోదైందని, బోరు బావుల కింద సాగైన పైర్లను కాపాడుకోవాలన్నా రోజుకు 4 గంటలకు మించి వ్యవసాయ విద్యుత్ సరఫరా కావడం లేదని తెలిపారు. దీనిపై రైతులు ఆందోళన చేస్తున్నా విద్యుత్ శాఖ పట్టించుకోవడం లేదన్నారు. గతంలో సాగర్‌లో డెడ్ స్టోరేజీలో నీరున్నా పొలాలకు నీరు సరఫరా చేశారని గుర్తు చేశారు. ఈ క్రమంలో ముందుగానే కౌలు చెల్లించి సాగు చేపట్టిన కౌలుదార్లు తీవ్రంగా నష్టపోతున్నారని, కొందరు పొలాలను ఖాళీగా పెట్టారని తెలిపారు. రైతు భరోసా కూడా కౌల్దార్లందరికీ దక్కడం లేదన్నారు. పంట నష్టం ఏ సీజన్లో జరిగితే ఆ సీజన్ ముగిసే లోపు పరిహారం పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా వాస్తవం అలా లేదన్నారు. నష్టపోయిన రైతుల్లో కొద్ది మందికే సాయం అందుతోందని, పంట నష్ట పరిహారం 100 శాతం అమలు చేయాలని కోరారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం గ్రామంలో పంట వేసి నష్టపోయిన రైతులు ఎంతమంది? అసలు పంట వేయకుండా బీడు పెట్టిన రైతులు ఎంతమంది? అని నివేదికనే రూపొందించలేదన్నారు. ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు క్షేత్ర స్థాయిలో సూచనలు చేసి, విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలని, రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

నెలకు 40 ప్రసవాలు తగ్గకుండా చేయాలి

- విధుల్లో ఉన్న, లేని వైద్యుల వివరాలు బోర్డుపై రాయండి
- అమరావతి ఆస్పత్రిలో పల్నాడు కలెక్టర్ తనిఖీలు
- గైనకాలజిస్టు ఆలస్యంపై షోకాజ్ నోటీసు

అమరావతి హాస్పిటల్‌లో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. అమరావతిలో శనివారం పర్యటించిన ఆయన స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసు కున్నారు. గైనకాలజిస్ట్ ఆలస్యంగా హాజరవ్వడంపై షోకాస్ నోటీసులు జారీ చేశారు. వైద్యులు కచ్చితంగా సమయ పాలన పాటించాలని, గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని చెప్పారు. ప్రతినెలా జరిగే ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ దినోత్సవం రోజున కావాల్సిన వసతులు, భోజనం, తాగునీరు వంటి మాలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు మాతాశిశు సురక్షిత కార్యక్రమం కింద వచ్చిన నిధులను ఖర్చు చేయాలని ఆదేశించారు. సెలవులో ఉన్న వైద్యుల వివరాలను, విధుల్లో ఉన్న వైద్యుల వివరాలను రిసెప్షన్ బోర్డులో వేర్వేరుగా పొందుపరచాలని చెప్పారు. హాస్పిటల్లో అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. రక్త సేకరణ కేంద్రాన్ని త్వరలో అందుబాటులోకి తేవాలన్నారు. కంటి వెలుగు కింద పరీక్ష చేయించుకున్న వారికి త్వరగా ఆపరేషన్ చేయాలని సూచించారు. పారిశుధ్యం, ఇతర వైద్య సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాల్లో పర్యవేక్షణను అభినందించారు. నెలకు కనీసం 40 ప్రసవాలకు తగ్గకుండా చేయాలన్నారు. పెదకూర పాడులోని ప్రభుత్వ వైద్యశాలనూ కలెక్టర్ తనిఖీ చేశారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

విద్యార్థులతో కలిసి భోజనం

అమరావతిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలేమైనా ఉన్నాయా? అని అడిగారు. మధ్యాహ్న భోజనం మెనూ అమలుపై వివరాల డిగారు. పలు సబ్జెక్టుల్లో విషయాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.

ఎఎన్‌యు వీసీకి ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

వీసీ తరుపున అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. థాయిలాండ్- తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా చెన్నయ్‌కు చెందిన రాయల్ థాయ్ కాన్సులేట్ జనరల్ థాయిలాండ్- తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ ఫ్రెండ్‌షిప్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్ 2023 అనే అవార్డుకు వీసీని ఎంపికచేశారు . హైదరాబాదులోని ఐసిటి కాకతీయలో అవార్డు ప్రదానోత్సవ జరిగింది. వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ తరపున యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి అవార్డును స్వీకరించారు. వీసీ రాజశేఖర్ గతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో యుజిసి నెట్ కోచింగ్ సెంటర్ కో-ఆర్డినేటర్‌గా, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేశారు. 2019 నుంచి 2022 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎఫ్ఏసి వైస్‌ఛాన్స్ లర్ గా విధులు నిర్వహించి అనంతరం రెగ్యులర్ విసిగా నియమితులయ్యారు. ఇప్పటివరకు 65 ఎంఫిల్ డిగ్రీలను, 50 పీహెచ్డీ డిగ్రీలను ఆయన పర్యవేక్షణలో పరిశోధకులకు వచ్చాయి. రానున్న రోజుల్లో విద్యారంగానికి మరిన్ని విశిష్ట సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా వీసీ పేర్కొన్నారు. అవార్డు వచ్చిన సందర్భంగా రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ బి. కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ గంగాధర్‌రావు, స్వరూప రాణి ప్రొఫెసర్ జాన్సన్, సిద్ధయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రమీల రాణి, ఒఎస్‌డి సునీత, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.

4428 పెండింగ్ కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవిఎస్‌బిజి పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని అన్ని కోర్టులలో 'జాతీయ లోక్ అదాలత్' నిర్వహించారు. జిల్లా వ్యాపంగా వివిధ న్యాయస్థానములలలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన కేసులు పరిష్కారించారు. వీటిల్లో సివిల్ కేసులు 441, క్రిమినల్ కేసులు 3744, ప్రీలిటిగేషన్ కేసులు 243 మొత్తం 4428 కేసులు పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సహకరించిన న్యాయాధికారులకు, న్యాయవాదులకు, పోలీసు, ప్రభుత్వ సిబ్బందికి, కక్షిదారులకు, న్యాయస్థాన సిబ్బందికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.చంద్రమౌళీశ్వరి ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ షరతులు లేకుండా క్రమబద్ధీకరించి, సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. ఎపిజిఇఎ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. చాంద్‌బాషా మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ఉద్యోగుల ఖాతాలోకి జమ చేయాలని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖాదరి, ఉపాధ్యక్షులు కె.శ్యామ్, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.హుస్సేన్‌ఖాన్, జిల్లా సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించి రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

రోడ్లు, డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. శనివారం 23వ డివిజన్‌లోని దర్గా వెనుకవైపు గల రోడ్డులో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ జిఎంసి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి ఆక్రమణలను పరిశీలించారు. వెంటనే వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. దర్గా వెనుకవైపు గల రోడ్డులో బిటి రోడ్డు, డ్రెయిన్లు నిర్మించటానికి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, సదరు రోడ్డులో ఇరువైపులా డ్రెయిన్లు, బిటి రోడ్డు నిర్మించటానికి సదరు రోడ్డులో పర్యటించినట్లు చెప్పారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం రోడ్డు, డ్రెయిన్ నిర్మించాలన్నారు. ఆక్రమణలుఉంటే వెంటనే వాటిని తొలగించి నిర్మాణాలను చేపట్టాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ రోడ్డులో ఆక్రమణల వల్ల తరచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని, వాటి తొలగింపునకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. నగరంలో ఇప్పటికే ఎన్నో ప్రధాన రోడ్ల విస్తరణ పూర్తయిందన్నారు. అనంతరం గూడరావుపేట ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేయగా, ఆ ప్రాంతంలో సైడు కాల్వలు శుభ్రం చేయట్లేదని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు సైడు కాల్వలు శుభ్రం చేయించాలని అధికారుల్ని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్లు ఎస్.ఉమామహేశ్వరి రాజేష్, ఎన్.వెంకట రమణ, ఎ.కనకదుర్గ శ్రీనివాస్, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, ఎ.సి.పి అజయ్ కుమార్, ఈఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

దర్గా రోడ్డులో పరిశీలిస్తున్న మేయర్, ఎమ్మెల్యే తదితరులు